క్లుప్తంగా

115 మందికి వైద్య పరీక్షలు

పమిడిముక్కల: ఫత్తేలంకలో రోటరీ కమ్యూనిటీ ట్రస్ట్ ఉయ్యూరు ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు రవికుమార్, అనిత 115 మంది రోగులకు ఉచితంగా మందులు అందజేశారు. రోటరీ కార్యదర్శి నాగ సుబ్రమణ్యం, కేసీపీ డిప్యూటీ మేనేజర్ శ్రీరామచంద్రరావు, రైతులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి సేవలో..

పమిడిముక్కల: ఉయ్యూరు సీడీసీ చైర్మన్ రాజులపాటి రామచంద్రరావు దంపతులు శనివారం మంటాడ వెంకటేశ్వరస్వామిని దర్శించుకొన్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈవో మాధవీలత, కోడెబోయిన కోటేశ్వరరావు, చీర్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన

గుడ్లవల్లేరు: సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన కొనసాగుతుందని ఎంపీపీ కొడాలి సురేష్ అన్నారు. శనివారం గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ సురేష్ అధ్యక్షతన నిర్వహించారు. వివిధ సమస్యలపై ప్రజాప్రతినిధులు సమావేశంలో మాట్లాడారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్, ఎంపీడీఓ డి.శ్రీనివాస్, తహసీల్దార్ అబ్దుల్ రెహ్మాన్ మస్తానా, ఈఓపీఆర్డీ వి.దిలీప్ కుమార్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు పక్కాగా ఉండాలి

మొవ్వ: ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు విషయంలో అధికారులు పక్కాగా చర్యలు చేపట్టాలని ఎంపీపీ కొండేటి ఇందిర అధికారులకు సూచించారు. శనివారం మొవ్వ గ్రామంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. హాస్టల్‌ల్లో, పాఠశాలల్లో మెనూ ప్రకారం ఆహారం అందించాలని హాస్టల్ అధికారులకు సూచించారు. వేములమడ, అయ్యంకి, కారకంపాడు, పెదముత్తేవి గ్రామాల్లో విద్యుత్ సమస్యలు పరిష్కారం అవ్వలేదని ప్రజా ప్రతినిధులు సభ దృష్టికి తీసుకువచ్చారు. జెడ్పీటీసీ రాజులపాటి పార్వతి, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఎంపీడీవో జీ సుధాప్రవీణ్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

హెల్మెట్ల వితరణ

కైకలూరు: పోలీసు సిబ్బందికి కైకలూరు పద్మ పూజిత ఫైనాన్స్ కంపెనీ యజమాని బసవరాజు, మేనేజర్ అనిల్ కుమార్ హెల్మెట్లను అందించారు. టౌన్ పోలీసు స్టేషన్‌లో శనివారం ఈ హెల్మెట్లను అందజేశారు. కైకలూరు టౌన్ సీఐ ఆకుల రఘు, పోలీసులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

పమిడిముక్కల: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ సభ్యురాలు యేనుగ వెంకట రమణకుమారి రైతులకు సూచించారు. గోపువానిపాలెం పీఏసీఎస్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. తొలుత యంత్రంతో ధాన్యం నూర్చిన ఆవుల శ్రీనివాసరావుకు చెందిన 118 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లర్‌కు తరలించారు. రమణ కుమారి మాట్లాడుతూ మద్రివాడ, గోపువానిపాలెం, తాడంకి రైతులు కొనుగోలు కేంద్రంలో అమ్ముకొని మద్దతు ధర పొందాలని సూచించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు మాగంటి సత్యన్నారాయణ, బొర్రా చినబాబు, ఎంపీటీసీ కూచిపూడి శ్రీలక్ష్మి, తహసీల్దార్ రాజ్యలక్ష్మి, ఏఓ గణేష్‌రెడ్డి, నాయకులు యేనుగ మస్తాన్‌రావు, వీరాస్వామి, రామ్మోహనరావు, వీరభద్రరావు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు
- ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం


వాడవల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ముదినేపల్లి రూరల్: రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగనన్న పాలన కొనసాగిస్తున్నట్లు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. మండలంలోని వాడవల్లి రైతు భరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు దళారుల బారినపడి ఆర్థికంగా నష్టపోకుండా ధాన్యానికి మద్దతు ధర పొందడానికి ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కేంద్రాల ద్వారా ధాన్యానికి సకాలంలో సొమ్ములు చెల్లించడంతోపాటు రవాణా, ఇతర కూలీ ఖర్చులు ప్రభుత్వమే భరిస్తోందన్నారు. నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని సిద్ధంచేసి రైతుభరోసా కేంద్రాల్లో శాంపిల్స్ ఇచ్చి ధాన్యం విక్రయించుకోవాలని కోరారు. వ్యవసాయాధికారులు, ఆర్బీకే సిబ్బంది రైతులతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేసి ధాన్యం కొనుగోలు వివరాలు తెలియజేయాలన్నారు. మండల వ్యవసాయాధికారి బి.వేణుమాధవ్ మాట్లాడుతూ 75 కేజీల బస్తా కామన్ రకం ధాన్యానికి రూ.1637, ఏ గ్రేడ్ రకం ధాన్యానికి రూ.1657 చెల్లిస్తారన్నారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, సర్పంచ్ సుదాబత్తుల వెంకటరమణ, ఎంపీటీసీ దూసనపూడి కుమారి, రావిగుంట సర్పంచ్ అర్జా కిషోర్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, నాయకులు పైడిపాటి వెంకటరమణ, ఉద్దగిరి వీరబాబు, దూసనపూడి ప్రవయ్యదాసు, రంగిశెట్టి నరశింహారావు, బందెల ప్రభాకర్ పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన గనులు


తోట్లవల్లూరులో పరుగు పందెంలో విద్యార్థులు

గుడివాడరూరల్: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శనివారం కూడా కొనసాగాయి. మండలంలోని మోటూరు, చౌటపల్లి గ్రంథాలయాల ఆధ్వర్యంలో ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు డ్యాన్స్, క్విజ్ పోటీలను గ్రంథాలయాధికారి గొట్టిపాటి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రంథాలయ వారోత్సవాల ముగింపు రోజు సోమవారం వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ఎంపీపీ గద్దే పుష్పరాణి చేతుల మీదుగా బహుమతులు అందచేస్తామని వివరించారు. ప్రధానోపాధ్యాయుడు సికిందర్, ఉపాధ్యాయుడు దగ్గుమిల్లి హరికృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

జమీగొల్వేపల్లి(పామర్రు): క్విజ్ పోటీలతో చిన్నారుల్లో దాగున్న సృజనాత్మకత పెంపొందుతుందని హైస్కూల్ హెచ్‌ఎం టీ ఉషారాణి అన్నారు. మండల పరిధిలోని జమీగొల్వేపల్లిలోని శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం విద్యార్థులకు విద్యా వైజ్ఞానిక విషయాలపై క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ ఈపోటీల్లో విజేతలైన వారికి వారోత్సవాల ముగింపు సభలో బహుమతుల ప్రధానంచేస్తామన్నారు. ఉపాధ్యాయులు ఎం. సీతారామయ్య క్విజ్ మాస్టర్‌గా వ్యవహరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దీవి వంశీ కృష్ణ, గ్రంథాలయ అధికారి వి.నాగ సురేష్, విద్యార్థులు,పాఠకులు పాల్గొన్నారు. పామర్రులోనిగ్రంథాలయంలో క్విజ్, డిబేట్, వ్యాసరచన పోటీలను నిర్వహించామ ని గ్రంథాలయ అధికారి జీ ఝాన్సీరాణి తెలిపారు.

తోట్లవల్లూరు: స్థానిక గ్రంథాలయ వారోత్సవాలుఉత్సాహంగా సాగుతున్నాయి. స్థానిక మండల పరిషత్ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు శనివారం ఆటల పోటీలు నిర్వహించారు. మ్యూజికల్ చైర్స్, పరుగు పందెం, లెమన్ అండ్ స్పూన్ విభాగాల్లో విద్యార్థులకు పోటీలుజరిగాయి.పోటీలను గ్రంథాల యాధికారి బాబూరావు, దిల్షాద్‌బేగం, రాఘవేంద్ర, వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు.

గుడివాడ టౌన్: స్థానిక షా గులాబ్‌చంద్ ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. చోడవరపు విజయకుమార్ న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. గ్రంథాలయ అధికారి బీరం వెంకట రమణ పాల్గొన్నారు. స్థానిక రాజేంద్రనగర్ లోని శాఖా గ్రంథాలయంలో చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. విశ్రాంత గ్రంథాలయ ఉద్యోగి గుర్రం వెంకటేశ్వరరావు, ఇన్‌చార్జ్ గ్రంథాలయ అధికారి పి.శాంతి పాల్గొన్నారు. నందివాడ మండలం తమిరిశ శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు వకృత్వ పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ ఇన్‌చార్జ్ శివకుమార్ రెడ్డి, జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయుడు సీహెచ్ వెంకట్రావులు పాల్గొన్నారు. నందివాడ శాఖా గ్రంథాలయంలో హైస్కూల్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ ఇన్‌చార్జ్ లంకపల్లి జయరాజు, స్కూల్ ప్రధానోపాధ్యాయుడు పి.రవి కుమార్, వైఎస్సార్ సీపీ నాయకుడు సరెళ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మండవల్లిలో...

మండవల్లి: స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి షేక్ పర్వీన ఆధ్వర్యంలో శనివారం వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత డ్రాయింగ్ టీచర్ ఎల్ఎస్ భాస్కరరావు, గ్రంథాలయాధికారి షేక్ పర్వీన, హైస్కూల్ లైబ్రేరియన్ ఎస్ నాగమల్లేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముదినేపల్లిలో...

ముదినేపల్లి రూరల్: స్థానిక శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు శనివారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్లాస్టిక్ రహిత సమాజంపై వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు గ్రంథాలయాధికారిణి ఎం.శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉపాధ్యాయులు రామమోహనరావు, సుబ్బారావు, పర్యవేక్షణ చేశారు.

విజ్ఞాన భాండాగారాలు

కలిదిండి: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయాధికారి జె.రమేష్ బాబు కోరారు. కలిదిండి గ్రంథాలయంలో శనివారం వకృత్వ పోటీలు నిర్వహించారు. కోరుకొల్లులో గ్రంథాలయంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు జరిపారు. కార్యక్రమంలో సుగుణ కాలేజీ లెక్చరర్స్, జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

కైకలూరు: కైకలూరు శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలను శనివారం నిర్వహించారు. గ్రంథాలయాధికారి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ చివరి రోజున ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. విద్యార్థుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా హైకోర్టు న్యాయవాది రుద్రపాక రత్నారావు, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు సీహెచ్.పార్వతీశం, గ్రంథాలయ సిబ్బంది ఏ.లక్ష్మి, టి.వాణి, రాంబాబు, కల్యాణి, రాంబాబు పాల్గొన్నారు.

మేలు జరగాలంటే మళ్లీ ఆశీర్వదించండి

ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్


కోసూరులో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్

కోసూరు(మొవ్వ): అన్ని వర్గాల ప్రజలకు మంచి జరగాలంటే వైఎస్సార్ సీపీ మళ్లీ ఆశీర్వదించాలని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పేర్కొన్నారు. కోసూరు గ్రామంలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చిన ప్రతి సమస్యకు తక్షణ పరిష్కార దిశగా అధికారులకు సూచనలిస్తూ ముందుకు సాగారు. గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల లబ్ధితో ప్రతి పేదవాడి మోములో నవ్వులు శాశ్వతం కావాలంటే మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రావాలన్నారు. ఎంపీపీ కొండేటి ఇందిర, జెడ్పీటీసీ రాజులపాటి పార్వతి, సర్పంచ్ పెనుమూడి రమేష్, ఎంపీటీసీ డొక్కు భూలక్ష్మి, పార్టీ మండలాధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, సచివాలయ మండల కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఎంపీడీవో జీ సుధాప్రవీణ్, వ్యవసాయ సలహా మండలి జిల్లా సభ్యులు గోగినేని పెరుమాళ్ళు, వైస్ సర్పంచ్ దళపతి రావు శివ రామకృష్ణం రాజు, గ్రామ కన్వీనర్ తూముకూరి సత్యనారాయణ, పీఏసీఎస్ అధ్యక్షురాలు జొన్నలగడ్డ వీరకుమారి, నాయకులు డొక్కు కృష్ణ. కుక్కల హరీష్, మద్దాలి సుబ్రమణ్యం, వర్రె నాని, పెద్దబోయిన నాగ రాంబాబులతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, అధికారులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

ముదినేపల్లి రూరల్: మండలంలోని ముదినేపల్లి, వడాలి సొసైటీల వద్ద ఆర్థిక అక్షరాస్యతపై కళాజాత బృందం కళాకారులు శనివారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. బ్యాంకు లావాదేవీల గురించి వివరించారు. బిళ్ళపాడుకు చెందిన కీర్తన కల్చరల్ సొసైటీ కళాకారులు ఎం.తిరుపతికుమార్, వి.రమేష్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు ముదినేపల్లి బ్రాంచి మేనేజర్ వీవీఎస్ఎస్.కుమార్, ముదినేపల్లి, వడాలి సొసైటీ అధ్యక్షుడు ఎం.రమాదేవి, ఎం.బాలదాసు, కార్యదర్శి అల్లాడ దుర్గారావు పాల్గొన్నారు.

పమిడిముక్కలలో..

పమిడిముక్కల: జిల్లా సహకార కేంద్రబ్యాంక్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని పమిడిముక్కల, అమీనపురం గ్రామాల్లో డిజిటల్ ఆర్థిక అక్షరాస్యతపై కళాజాత ద్వారా అవగాహన కల్పించారు. బ్యాంక్ అందిస్తున్న వివిధ రకాల రుణాలు, పథకాలపై కళాజాత బృందం ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కళాకారులు పాటలు, నాటికల ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ ఉదయ్ కుమార్, సూపర్‌వైజర్ సీతారామశర్మ పాల్గొన్నారు.

బీసీ హాస్టల్ ఆకస్మిక తనిఖీ

కలిదిండి: స్థానిక బీసీ బాలుర వసతి గృహాన్ని ఎంఈఓ పి.ప్రభాకర్‌రావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ భవనం, పరిసరాలను పరిశీలించారు. మెనూ అమలు జరుగుతుందా, లేదా అని తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. ఎంఈఓ పి.ప్రభాకర్‌రావు మాట్లాడుతూ విద్యకు అనువైన స్థలాలు వసతిగృహాలని పేర్కొన్నారు. వార్డెన్ శివ పాల్గొన్నారు.

అన్నసమారాధన

ముదినేపల్లి రూరల్: మండలంలోని గురజ శ్రీవల్లీదేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వర నా గేంద్రస్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా శనివారం ఆలయం వద్ద అన్నసమారాధన నిర్వహించారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అన్నసమారాధన ప్రారంభించారు. సుమారు 2 వేల మందికి పైగా భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించినట్లు నిర్వాహకులు తెలిపారు. సర్పంచ్ మంచాల సరస్వతి, వైస్ ఎంపీపీ రాచూరి రాధ, నాయకులు బొర్రా శేషుబాబు, కోమటి విష్ణువర్ధన్, మరీదు వసంతరావు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ వయస్సు పెంచండి

కైకలూరు: కాంట్రాక్ట్ ఉద్యోగుల ఉద్యోగ విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంచాలని ఆర్ట్, వర్క్, హెల్త్ అండ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ పార్ట్ టైమ్ కాంట్రాక్ట్ ఇన్‌స్ట్రక్టర్స్ ఫెడరేషన్, సమగ్ర శిక్ష- ఏలూరు జిల్లా అధ్యక్షుడు జీఎస్‌సీ బోస్ కోరారు. ఉన్నత పాఠశాలలో శనివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర జేఏసీ వైస్ చైర్మన్ దేవంద్ర మాట్లాడుతూ రిటైర్మెంట్ బెనిఫిట్‌ను రూ.10 లక్షలు చేయాలన్నారు. జీఎస్.బాబు, కోశాధికారి బి.రామలక్ష్మి పాల్గొన్నారు.

కోదండ రామాలయం ప్రారంభం

పమిడిముక్కల: కృష్ణాపురం శివారు మగ్గానమాలపల్లిలో తిరుమల తిరుపతి దేవస్థానం, గ్రామస్తుల సహకారంతో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామ మందిరాన్ని శనివారం ప్రారంభించారు. శ్రీ హనుమత్. లక్ష్మణ సమేత కోదండ రామ స్వామి వార్ల విగ్రహ, ఆలయ శిఖర ప్రతిష్టా మహోత్సవం నిర్వహించారు. పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి విగ్రహ ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు భారీ అన్నసంతర్పణ చేశారు. ఆలయ కమిటీ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ప్రపంచకప్ విజేతగా నిలవాలని..


ఇండియా విన్ అంటూ మానవహారం

గుడివాడ టౌన్: ప్రపంచకప్ విజేతలుగా భారత్ జట్టు గెలవాలని ఆకాంక్షిస్తూ పట్టణంలోని విద్యాసంస్థల విద్యార్థులు కోరారు. అందులో భాగంగా స్థానిక వీకేఆర్, వీఎన్‌బీ అండ్ ఏజీకే ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఇండియా విన్ అంటూ మానవహారం నిర్వహించారు. స్థానిక విద్యాలయ విద్యార్థులు ఇండియా గెలవాలంటూ ప్రదర్శన చేశారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ప్రేక్షకుల క్రికెట్ అభిమానుల ఆకాంక్ష మేరకు పెద్ద స్క్రీన్ ఏర్పాటు చేశారు. ఇండియా గెలవాలంటూ విద్యార్థులు బైక్ ర్యాలీ నిర్వహించారు.

అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

ఎమ్మెల్యే డీఎన్నార్


పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

కలిదిండి: అభయాంజనేయ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) ఆకాంక్షించారు. కలిదిండిలో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్వామివారి విగ్రహ సంప్రోక్షణ పూజలు నిర్వహించారు. కలిదిండి సర్పంచ్ మనిముక్కల మారుతి ప్రసన్న దంపతులు, గుడివాడ ఫణికుమార్ దంపతులు, పోతురాజుల లక్ష్మణరావు దంపతులు పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే డీఎన్నార్ పాతాళ భోగేశ్వర స్వామి దేవస్థానంలో దేవదాయ శాఖ డీఈ గోపాలకృష్ణ రాజు, ఈఓ శింగనపల్లి శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఆలయ అభివృద్ధి పనుల నమూనాలను పరిశీలించారు. స్వామివారిని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, కైకలూరు మండల సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, మాజీ ఏఎంసీ చైర్మన్ నీలపాల వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు వడుపు రామారావు, ఏఎంసీ ఉపాధ్యక్షుడు పాము రవికుమార్, నంబూరి బాబిరాజు, చిట్టూరి బుజ్జి, మారుబోయిన విష్ణు, జిమ్మిరెడ్డి, మంగినేని భాస్కరరావు, చందన సతీష్, చెరుకువాడ సత్యనారాయణ రాజు, సీహెచ్ శ్రీనివాసరావు, గూడవల్లి శ్రీనివాసరావు, స్థపది నెహ్రూ, భక్తులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో మహిళలకు పెద్దపీట

గుడ్లవల్లేరు:జగనన్న పాలనలో కేవలం ప్రభుత్వంలోనే గాక వైఎస్సార్ సీపీలో కూడా మహిళలకు పెద్దపీట వేస్తున్నారని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు దుక్కి పాటి శశిభూషణ్ అన్నారు. శనివారం కేడీసీసీ బ్యాంకు జిల్లా డైరెక్టర్ పడమటి సుజాతను వైఎస్సార్ సీపీ మండల మహి ళా అధ్యక్షురాలిగా నియమిస్తూ నియామక పత్రాలను గుడ్లవల్లేరులో ఆమెకు శశిభూషణ్ అందించారు.

జాతీయ స్కేటింగ్ పోటీలకు విద్యార్థిని ఎంపిక


గుడివాడ టౌన్: జాతీయ రోలర్ స్కేటింగ్ పోటీలకు విద్యాలయ విద్యార్థిని కారుణ్యశ్రీ ఎంపికైనట్లు స్కూల్ డైరెక్టర్ బి.విజయభాస్కర్ శనివారం తెలిపారు. డిసెంబర్ 11వ తేదీ పంజాబ్‌లో జరిగే పోటీలకు రాష్ట్రం తరుపున ఆడేందుకు కారుణ్యశ్రీ అర్హత పొందారన్నారు. ఎన్టీఆర్ స్టేడియం శిక్షణా శిబిరంలో శిక్షణ పొందిన తమ విద్యార్థి జాతీయ క్రీడలకు ఎంపిక కావడం అభినందనీయం అని అన్నారు.

ఘనంగా నాగులచవితి ఉత్సవాలు


విగ్రహాల ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే

ముదినేపల్లి రూరల్: మండలంలోని పెదగొన్నూరు శివారు ఉప్పరగూడెంలో నాగుల చవితి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలను 5 రోజులపాటు అంగరంగవైభంగా నిర్వహిస్తారు. ఇందులో భాగంగా శనివారం ఉత్సవ విగ్రహాలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. శివపార్వతు లు, నాగేంద్రస్వామి విగ్రహాలకు పూజలు చేసి పల్లకిపై ఊరేగించారు. ఈ ఊరేగింపులో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు పాల్గొన్నారు. తాండ్రపాపారాయుడు విగ్రహానికి నివాళులర్పించారు. నిర్వాహకులు నెకెళ్ళ సుబ్బారావు, రెడ్డి శ్రీనివాసరావు, సన్యాసిరావు, నాగరాజు, రామకృష్ణ, నవుడు సాంబశివరావు, బూరగడ్డ ఉదయ్‌భాస్కర్, వై.సీతారామరాజు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు ఫర్నిచర్ వితరణ



పెదపారుపూడి (భూషణగుళ్ళ): పెదపారుపూడి మండలం భూషణగుళ్ళ గ్రామంలో రెండు అంగన్‌వాడీ కేంద్రాలకు గుడివాడకు చెందిన హోటల్ వ్యాపారి, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు దారం వెంకటేశ్వరరావు ఫర్నీచర్ శనివారం వితరణగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూషణగుళ్ళ-1 భూషణగుళ్ళ-2కు అంగన్‌వాడీ కేంద్రాలకు రెండు ఐరన్ టేబుల్స్, కుర్చీలు, వంట చేసుకునేందుకు రెండు ప్రెజర్ కుక్కర్‌లు అందజేశానన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు దారం ఏడుకొండలు, మండల ఎస్సీసెల్ కన్వీనర్ దొండపాటి రాంబాబు, అంగన్‌వాడీ కార్యకర్తలు సీహెచ్ శివలక్ష్మి, బీ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఊరేగింపు

పామర్రు: స్థానిక శ్రీ వేణుగోపాల బృందావన భజన సమాజం ఆధ్వర్యంలో రాముల వారి స్థంభాన్ని గ్రామంలో ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు చెక్క భజన చేస్తూ రామ భక్తీ గీతాలను ఆలపిస్తూ ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. కొల్లి సత్యనారాయణరెడ్డి, మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలతో దిగుబడులు అధికం

జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ కె.శ్రీనివాసరావు

నిమ్మకూరు(పామర్రు): మినుము పంట సాగులలో సస్యరక్షణ చర్యలు రైతులు చేపడితే మంచి దిగుబడులు సాధించవచ్చని మచిలీపట్నం లోని జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ కె.శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని నిమ్మకూరు గ్రామంలోరైతులకు సస్యరక్షణ చర్యల గురించి అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మినుముసాగులో ముందుగా విత్తనాలను ఇమిడోక్లోప్రిడ్ 600 ఎఫ్ఎస్ తో 5 మిల్లీలీటర్ల కేజీ విత్తనాలకు కలిపి విత్తన శుద్ధి చేయాలన్నారు. తర్వాత విత్తనాలను చల్లాలని దీని వలన 30 రోజుల వరకు చీడ పీడ పురుగులుఆశించవని అన్నారు. ఏఆర్ఎస్ ఉయ్యూరు శాస్త్రవేత్త సుధారాణి, డీఆర్‌సీ ఏవో బి పద్మజ, పామర్రు ఏవో శివ నాగరాణి, వీఏఏలు పాల్గొన్నారు.

జాతీయ రోలర్ హాకీ పోటీలకు ఎంపిక

గుడివాడ టౌన్: స్థానిక వీకేఆర్, వీఎన్‌బీ అండ్ ఏజీకే ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి జాతీయ స్థాయి రోలర్ హాకీ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌హెచ్‌వీ ప్రసాదరావు తెలిపారు. శనివారం కళాశాల కార్యాలయంలో పోటీ లకు ఎంపికైన విద్యార్థి ముప్పిడి తర్షిత్‌కు ఎంపిక పత్రాన్ని అందజేశారు. తర్షిత్‌ను కళాశాలప్రిన్సిపాల్ ప్రసాదరావు, కరస్పాండెంట్ వేములపల్లి కోదండరామయ్య, డైరెక్టర్ డి. కల్యాణ్‌కుమార్, అధ్యాపకులు తదితరులు అభినందించారు.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

ఏలూరు జిల్లా, కలిదిండి మండలం, వెంకటాపురం గ్రామానికి చెందిన ఇంటి సుధాకరరావు S/o భోగరాజు, అను మాకు చెందిన వెంకటాపురంలో గల ఆర్ఎస్ నెం. 178/3లోని 8 సెంట్ల ఖాళీ స్థలానికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు (నెం. 2112/2014) పోయినవి. ది. 01-11-2023న ఇంటి నుండి మోటారుసైకిల్‌పై కైకలూరు వచ్చి తాలూకా సెంటరులో జిరాక్స్ తీయించుకుని ఇంటికి వెళ్లిచూడగా అందు పేజీల దస్తావేజులు పోయినవి. వెంటనే కాము వెతకగా తాలూకా సెంటరులో దస్తావేజులకు సంబంధించి 4 నాలుగు పేజీలు దొరకగా 2వ పేజీ దొరకలేదు. దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు అందజేయగలరు.

చిరునామా : ఇంటి సుధాకరరావు S/o భోగరాజు, వెంకటాపురం, కలిదిండి మండలం, ఏలూరు జిల్లా. సెల్ : 9573 2 85828

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ Axis Bank Ltd., Rural lending, Moghalrajpuram, విజయవాడ-10 వారి సూచనమేరకు [illegible]

[illegible] కృష్ణాజిల్లా, ముదినేపల్లి మండలం ముదినేపల్లి సబ్ రిజిస్ట్రారు [illegible] గురజ గ్రామ [illegible] ది.16-05-2009న [illegible] దస్తావేజు నెం: 1427/2009 [illegible] నెం:1427/2009 [illegible] సర్వే నెం: 218/ 1కు లో [illegible] 412 [illegible] ది. 08-10-1969న [illegible] 240 [illegible] 270 [illegible] 272 [illegible] నెం: 1118/ 1969 [illegible] 218/1కు లో [illegible] 146 [illegible] ది. 11-08-1974 [illegible] నెం: 1402/ 1974 [illegible] 218/1కు లో [illegible] 169.4 [illegible] 214 [illegible] ది.02-06-2016న [illegible] నెం: 979/2016 [illegible] 726.6 [illegible] 607.51 [illegible] 218/ 1కు లో [illegible] 726.6 [illegible] 607.51 [illegible]

[illegible] ది.13/04/2016 [illegible] నెం: 607/2016 [illegible] 7 [illegible] 30 [illegible]

[illegible] 726.6 [illegible] 607.51 [illegible] 642 [illegible]

ఇట్లు- పేర్ని నాగ పవన్ కుమార్ [illegible]

Vijayawada. [illegible] డి.కృష్ణారావు, అడ్వకేట్స్, హైస్కూల్ రోడ్

Dt.18/11/2023. పటమట, విజయవాడ-10. ఫోన్స్ : 9885103119.